గడప గడపలో సంతోషాలు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- అఖందిడ్డి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం



కోటబొమ్మాళి: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతీ గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అఖందిడ్డి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, మండల కో–ఆప్షన్ మెంబర్ షేక్ రంజాన్‌రాజు, సర్పంచ్‌లు బమ్మిడి గణపతి, నూక సత్యరాజ్, కాల్ల సంజీవరావు, సుంకరి జనార్దన, నేతింటి అప్పలస్వామి, గొద్దు చిరంజీవి, బలగ సూర్యరావు, మెజ్జాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధికి కృషి

పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక పశువైద్యశాలలో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవ అంబులెన్స్‌ను శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వెటర్నరీ డీడీ జయరాజ్, ఏడీ ఎం.లోకనాథం, కురుడు పశు వైద్యుడు లఖినేని కిరణ్‌కుమార్, వెటర్నరీ సహాయకులు ఎస్.శాంతారావు, వి.భానోజీరావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

టెక్కలి: ప్రజల ఆరోగ్యం విషయంలో ఆశ కార్యకర్తలు బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో కొత్తగా ఆశవర్కర్లుగా నియామకమైన గోపి దలై లక్ష్మి, జామి శ్రావణి, హరాబతి బెహరా, దండాసి దమయంతి తదితరులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దువ్వాడ వాణి, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ గొండేల సుజాత, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, కో–ఆప్షన్ సభ్యుడు హేరంబో, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతాడ గణపతి తదితరులు పాల్గొన్నారు.

సప్తమి వేడుకలకు ముస్తాబు



పూజలందుకోనున్న సూర్యభగవానుడు, చాయాదేవి, పద్మిని అమ్మవార్లు

టెక్కలి: రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజల కోసం టెక్కలిలోని సూర్యనారాయణస్వామి ఆలయం ముస్తాబైంది. స్థానిక పాత జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ ఆలయంలో ప్రత్యేక పూజల కోసం ఏర్పాట్లు చేశారు. టెక్కలితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడా సూర్యనారాయణ స్వామి ఆలయం లేకపోవడంతో, ప్రతీ ఏడాది ఈ ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఇదే క్రమంలో ఈ ఏడాది సైతం అధిక సంఖ్యలో భక్తులు హాజరవ్వనున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

అర్ధరాత్రి నుంచే పూజలు

రథసప్తమి సందర్భంగా శుక్రవారం అర్ధరాత్రి 12:30 గంటల నుంచి 2:00 నిమిషాల వరకు క్షీరాభిషేకాలతో పాటు ఆరోగ్య ప్రదాతకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అనంతరం సర్వదర్శనాలకు అవకాశం కల్పిస్తారు.

ఈనెల 30న మున్సిపల్ సమావేశం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 30వ తేదీన నిర్వహించనున్నట్లు చైర్మన్ బి.గిరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ప్రభుత్వ విప్ తదితరులు హాజరవ్వాలని కోరారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని బైపల్లి గ్రామంలో శనివారం ఉదయం 9 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.గురయ్యనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి మంత్రి సీదిరి అప్పలరాజు హాజరవుతారని పేర్కొన్నారు.

అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం

కంచిలి: రాష్ట్రంలో అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తలతంపర పంచాయతీ పరిధి లండపుట్టుగ గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు సుమారు రూ.4 లక్షల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ డాక్టర్ జగబంధు దొళాయి ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బృందావన్‌సాహు, మండల పార్టీ అధ్యక్షుడు మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

30న గడప గడపకూ మన ప్రభుత్వం

మందస: మండలంలోని జిల్లుండ పంచాయతీలో ఈనెల 30వ తేదీన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ చింతాడ శ్రీకావ్య, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, సచివాలయం కన్వీనర్ డొక్కరి పాపారావులు అన్నారు. జిల్లుండలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ కొర్రాయి దుర్యోధన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శిస్టు బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష రేపు

పలాస: మండలంలోని బొడ్డపాడు గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక అధ్యక్ష, కార్యదర్శులు ఇసాకోటి జోగారావు, బొడ్డు చిన్నారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పదో తరగతి విద్యార్థులంతా పాల్గొని ప్రతిభను చాటుకోవాలని సూచించారు.

ఉపాధి పనులతో వలసల నివారణ

మందస: ఉపాధి హామీ పనులతో వలసలకు అడ్డుకట్ట వేయడం జరుగుతోందని పథకం ప్రోగ్రామ్ అధికారి, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు అన్నారు. మండలంలోని మఖరజోల, వీరగున్నమ్మపురం, కుంటికోట, పితాతొళి పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం పరిశీలించారు. ఆయనతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

రహదారి భద్రత సామాజిక బాధ్యత

టెక్కలి: రహదారి భద్రత అనేది సామాజిక బాధ్యత అని టెక్కలి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రజా రవాణా డిపోలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సహాయ మేనేజర్ బీఎస్ఎన్ మూర్తి, సిబ్బంది రామారావు, ఎస్ఎం రావ్, జీఎస్ భూషణ్, బీఎం మురళి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో వైద్య శిబిరం

వజ్రపుకొత్తూరు: మండలంలోని కొత్తపేట గ్రామంలో జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 20 మంది రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసి రాగోలు జెమ్స్ ఆస్పత్రికి తరలించారు. స్థానిక సర్పంచ్ అంబటి శ్రీను ప్రారంభించిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంటు గురువులు, ఎంపీటీసీ సభ్యుడు గుంటు మాకయ్య పాల్గొన్నారు.

సీఎం స్పందనపై హర్షం

కాశీబుగ్గ: స్వర్గీయ మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు శత జయంతి ఉత్సవాలను మార్చి 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారని పలాస కళింగ సంక్షేమ సంఘ నాయకుడు దువ్వాడ జీవితేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పరిశీలన అనంతరం నిర్వహణపై చర్యలు చేపడతామని తెలపడం సంతోషకరమన్నారు.











మెనూ అమలు తప్పనిసరి

ఇచ్ఛాపురం: పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. స్థానిక మున్సిపల్ బాలికోన్నత పాఠశాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఆమెతో పాటు కమిషనర్ ఎస్.రమేష్ ఉన్నారు.



రక్తదాన శిబిరం నేడు

నందిగాం: రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దీనిలో భాగంగా రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు

టెక్కలి: అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేయాలని జెడ్పీటీసీ దువ్వాడ వాణి సూచించారు. టెక్కలి మేజర్ పంచాయతీతో పాటు అయోధ్యపురం, బొప్పాయిపురం గ్రామ సచివాలయాల్లో సచివాలయాల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ జి.మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 20వ వార్డు శివాజీనగర్‌లో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం భూమిపూజ చేశారు.

కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.







